# ప్రజా ముచ్చట

తెలుగు దినపత్రిక

మా ప్రతీ అక్షరం – ప్రజల ముచ్చటే



ప్రజా ముచ్చట
తెలుగు దిన పత్రిక

విలేకర్లు కావలెను

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ ఆర్.సి. ఇంఛార్జ్‌లు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.

అనుభవం, ఆసక్తిగలవారు
99086 89674 లో
సంప్రదించగలరు



హైదరాబాద్ | శనివారం,మే17,2025 | ఎడిటర్: పండ్ల నాగరాజు | పేజీలు: 4 వేల: 1


## కాంగ్రెస్ సర్కారు... కమీషన్ సర్కారు

- ఫైళ్ల క్లియరెన్స్ కు మంత్రులు కమీషన్లు తీసుకుంటారన్న కొండా సురేఖ!
- కాంగ్రెస్ సర్కారు కమీషన్ సర్కారుగా మారిందన్న కేటీఆర్
- ఆ మంత్రులు పేర్లు బయటపెట్టాలంటూ డిమాండ్
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్,మే16,) తెలంగాణలో మంత్రులు కమీషన్లు తీసుకోకుండా ఏ పనీ చేయడం లేదంటూ మంత్రి కొండా సురేఖ చేసినట్లుగా ప్రచారంలో ఉన్న వ్యాఖ్యలపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో, కనీసం ఇప్పటికైనా కొన్ని నిజాలు బయటపెట్టినందుకు కొండా సురేఖకు హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నానంటూ ఆయన ఎక్స్ (ట్విట్టర్) వేదికగా వ్యంగ్యాస్త్రాలు సంధించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 'కమీషన్ సర్కార్'గా మారిపోయిందని ఆరోపించారు.

## హైదరాబాద్ సహా తెలంగాణలో నాలుగు రోజుల పాటు వర్షాలు

తెలంగాణ ప్రజలకు వాతావరణ శాఖ చల్లని కబురు అందించింది. రాష్ట్రవ్యాప్తంగా రాబోయే నాలుగు రోజుల పాటు ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) అంచనా వేసింది. ఉపరితల ఆవర్తన ప్రభావంతో శుక్ర, శనివారాల్లో కొన్నిచోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే సూచనలు ఉన్నాయని తెలిపింది. హైదరాబాద్ నగరంతో పాటు పరిసర ప్రాంతాల్లో రానున్న రెండు రోజులు తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురుస్తాయని, గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది.





## దేశభక్తి నినాదాలతో మార్మోగిన విజయవాడ వీధులు

- విజయవాడలో బీజేపీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున తిరంగా ర్యాలీ
- ఆపరేషన్ సిందూర్ విజయవంతం నేపథ్యంలో ర్యాలీ
- ఉగ్రవాదంపై పోరాడే సైన్యానికి సెల్యూట్ అన్న చంద్రబాబు
- దాడులు చేస్తే చూస్తూ ఊరుకోమన్న పవన్ కల్యాణ్

విజయవాడ నగరం దేశభక్తి నినాదాలతో మార్మోగింది. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన నేపథ్యంలో నేడు నగరంలో వేలాది మంది ప్రజలు, విద్యార్థులతో ఏపీ బీజేపీ ఆధ్వర్యంలో భారీ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరితో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## భూభారతితో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం

- రైతుల భూసమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించడమే లక్ష్యం
- నిర్మల్ జిల్లా కుంటాల మండల కేంద్రంలోని మున్నూరుకాపు సంఘ హాలులో భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సు
- ప్రజల భూసమస్యలు తొలగించేందుకు భూభారతి చట్టం
- - మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మే 16) రైతుల భూసమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. నిర్మల్ జిల్లా కుంటాల మండల కేంద్రంలోని మున్నూరుకాపు సంఘ హాలులో శుక్రవారం నిర్వహించిన భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులో మంత్రి డి. అనసూయ (సీతక్క), సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్, కలెక్టర్ అభిలాష అభినవ్, శాసన సభ్యులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజల భూసమస్యలు తొలగించేందుకు భూభారతి చట్టం ప్రభావవంతంగా అమలవుతుందన్నారు. రెవెన్యూ సేవలను పారదర్శకంగా, వేగంగా అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. భూములకు సంబంధించి వాస్తవిక డేటాతో పత్రాలు ఇవ్వడం వల్ల భవిష్యత్తులో వివాదాలు తలెత్తే అవకాశం ఉండదన్నారు. జూన్ 2వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా భూభారతి చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు



చేయనున్నట్టు తెలిపారు. భూభారతి లో అప్పీల్ వ్యవస్థను క్రమబద్ధీకరించినట్లు పేర్కొన్నారు. భూ యజమానులకు భూ మ్యాపులను పట్టాదారు పాస్ బుక్ లో ముద్రించి అందించనున్నట్టు చెప్పారు.

## ఫ్యూచర్‌సిటీలో విద్యుత్ తీగలు, టవర్లు లేకుండా భూగర్భ వ్యవస్థ ఏర్పాటు

- భవిష్యత్ విద్యుత్ అవసరాలపై సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతస్థాయి సమీక్ష
- హైదరాబాద్‌ను డేటా సెంటర్ల హబ్‌గా మార్చే ప్రణాళిక, నిరంతర విద్యుత్ సరఫరా కీలకం
- రానున్న మూడేళ్లలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరుగుతుందని అంచనా
- ఓఆర్ఆర్ వెంబడి సౌర విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచన
- ఈ ఏడాది ఇప్పటికే 17,162 మెగావాట్లకు చేరిన రాష్ట్ర విద్యుత్ డిమాండ్

రాష్ట్రంలో భవిష్యత్ విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని, ప్రతిష్ఠాత్మకంగా నిర్మించ తలపెట్టిన ఫ్యూచర్‌సిటీలో విద్యుత్ సరఫరా వ్యవస్థ పూర్తిగా భూగర్భంలోనే ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఫ్యూచర్‌సిటీలో ఎలాంటి విద్యుత్ తీగలు, టవర్లు, స్తంభాలు పైకి కనిపించకుండా, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో భూగర్భ విద్యుత్ లైన్ల వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కతో కలిసి సచివాలయంలో విద్యుత్ శాఖ పనితీరు, భవిష్యత్ ప్రణాళికలపై ఆయన ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ స్థాయిలో డేటా సెంటర్లకు ప్రధాన కేంద్రంగా (హబ్‌గా) తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోందన్నారు. డేటా సెంటర్లకు నిరంతరాయంగా, నాణ్యమైన విద్యుత్ సరఫరా అత్యంత కీలకమని, ఈ నేపథ్యంలో విద్యుత్ లైన్ల ఆధునికీకరణ, పటిష్ఠతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.



ఫ్యూచర్‌సిటీ నిర్మాణం ఈ లక్ష్యాలకు అనుగుణంగా ఉండాలని, అందులో భాగంగానే భూగర్భ విద్యుత్ వ్యవస్థకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కూడా ప్రయోగాత్మకంగా స్మార్ట్‌పోల్స్‌ను ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## ఆపరేషన్ సిందూర్ ట్రైలరే, అసలు సినిమా ముందుంది

- ఆపరేషన్ సిందూర్ ట్రైలరేనన్న రాజ్‌నాథ్ సింగ్
- సమయం వచ్చినప్పుడు పూర్తి సినిమా చూపిస్తామని వ్యాఖ్య
- ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తే పాక్‌కు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరిక
- బ్రహ్మోస్ క్షిపణి దెబ్బకు పాక్ దిగివచ్చిందన్న రక్షణ మంత్రి
- 23 నిమిషాల్లోనే పాక్‌లో ఉగ్ర మూకలను దెబ్బతీశామని వెల్లడి
- పాక్‌కు ఐఎంఎఫ్ నిధులపై రాజ్‌నాథ్ అభ్యంతరం



ఆపరేషన్ సిందూర్' ఇంకా ముగిసిపోలేదని, ప్రపంచం ఇప్పటివరకు చూసింది కేవలం ఒక ట్రైలర్ మాత్రమేనని, సరైన సమయం వచ్చినప్పుడు భారత సాయుధ దళాలు పూర్తి సినిమా చూపిస్తాయని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్ ఉగ్రవాద చర్యలను ప్రోత్సహిస్తున్న తీరుపై ఆయన తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గుజరాత్‌లోని భుజ్‌లో ఉన్న భారత వైమానిక దళ స్థావరంలో శుక్రవారం ఎయిర్ వారియర్స్, భద్రతా దళాలను ఉద్దేశించి రాజ్‌నాథ్ సింగ్ ప్రసంగించారు. "ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు. అందరూ ఇప్పటిదాకా చూసింది ఒక ట్రైలర్ మాత్రమే. సరైన సమయం వచ్చినప్పుడు భారత సాయుధ దళాలు పూర్తి చిత్రాన్ని ప్రదర్శిస్తాయి" అని ఆయన స్పష్టం చేశారు. ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్‌తో కలిసి వైమానిక స్థావరాన్ని సందర్శించిన రక్షణ మంత్రి, ఆపరేషన్ సిందూర్ ను విజయవంతంగా నిర్వహించినందుకు దళాలను అభినందించారు. తమ గడ్డపై ఉగ్రవాద ఫ్యాక్టరీలను పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌పై రాజ్‌నాథ్ సింగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్రహ్మోస్ క్షిపణి శక్తిని పాకిస్థాన్ గుర్తించక తప్పలేదని అన్నారు. "

## చంద్రబాబు బ్రాండ్‌తోనే ఏపీలో పెట్టుబడులు

- కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్రానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయన్న మంత్రి
- బేతపల్లిలో రెన్యూ విద్యుత్ కాంప్లెక్స్‌కు మంత్రి లోకేశ్ భూమిపూజ
- 2,300 ఎకరాల్లో రూ.22వేల కోట్లతో రెవెన్యూ విద్యుత్ కాంప్లెక్స్ ఏర్పాటు

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఏపీకి వివిధ సంస్థలు భారీ పెట్టుబడులు పెట్టడానికి సీఎం చంద్రబాబు బ్రాండే దోహదపడిందన్నారు. అనంతపురం జిల్లా గుత్తి మండలం బేతపల్లిలో రెన్యూ విద్యుత్ కాంప్లెక్స్‌కు శుక్రవారం నాడు మంత్రి లోకేశ్ భూమిపూజ చేశారు. 2,300 ఎకరాల్లో రూ. 22 వేల కోట్లతో దీన్ని ఏర్పాటు చేయనున్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్



మాట్లాడుతూ... రాయలసీమలో రెన్యూ విద్యుత్ కాంప్లెక్స్ ఏర్పాటుతో పదివేల మందికి ఉద్యోగాలు కల్పించే బాధ్యత తీసుకుంటామని లోకేశ్ చెప్పారు. ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని తెలిపారు. ఏపీ గడ్డపై ఉత్పత్తి అయ్యే విద్యుత్ రాష్ట్రానికే కాకుండా... దేశ అవసరాలకు కూడా ఉపయోగపడనుందని చెప్పారు. ఇలాంటి ప్రాజెక్టులతో విద్యుత్ ఛార్జీలు తగ్గించే ప్రయత్నం చేస్తామన్నారు. గత వైసీపీ ప్రభుత్వం రోడ్లపై గుంతలను పూడ్చలేకపోయిందని దుయ్యబట్టారు. ఒక్క పెట్టుబడి కూడా తీసుకురాలేకపోయారన్నారు. అలాంటిది, ఇప్పుడు టీసీఎస్, టాటా ఎనర్జీతో పాటు పలు ప్రముఖ సంస్థలు పెట్టుబడులు పెడుతున్నాయని అన్నారు. త్వరలోనే కర్నూలుకు హైకోర్టు బెంచ్ తీసుకొస్తామని మంత్రి లోకేశ్ చెప్పారు.

# పార్టీ కోసం కష్టపడ్డ వారికే పదవులు...

**- మహబూబాబాద్ ఎమ్మెల్యే, సూర్యాపేట నియోజకవర్గ పిసిసి పరిశీలకులు మురళి నాయక్**





పెన్ పహాడ్/ప్రజా ముచ్చట, మే 16:కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ వారికే, పార్టీని బలోపేతం చేయడానికి కృషి వారికే పార్టీ పదవులు వరిస్తాయని మహబూబాబాద్ శాసనసభ్యులు, సూర్యాపేట నియోజకవర్గ పిసిసి పరిశీలకులు డా. మురళి నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సత్య గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ ఎమ్మెల్యే, పిసిసి పరిశీలకులు మురళి నాయక్ మరో సహ పరిశీలకులు శత్రు రావు, ఏఐసీసీ కమిటీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఐ సి సి సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ మొదటినుండి పార్టీ జెండా మోసిన వారికి మాత్రమే పార్టీ పదవులు వస్తాయని, ఆసక్తి, అర్హత ఉన్నవారు పార్టీ పదవుల కొరకు అప్లికేషన్ పెట్టుకోవాలని దానికన్నా ముందు ఎవరికి వారు ఆత్మ పరిశీలన చేసుకుని ఈ పదవికి నేను అర్హుడినా, కాదా అని ఆలోచించుకోవాలని, గ్రామ మండల స్థాయిలో ప్రతి ఒక్కరినీ కలుపుకొని పోయే వ్యక్తిత్వం కలిగి ఉండాలని అన్నారు. నామినేటెడ్ పోస్టులలో కూడా మాకు అవకాశం కల్పించాలని పిసిసి పరిశీలకులను కోరారు. అనంతరం ముఖ్య అతిథి మురళి నాయక్ మాట్లాడుతూ టిపిసిసి ఇన్చార్జ్ మీనాక్షి నటరాజ్ బాధ్యతలు చేపట్టిన నాటి నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో నూతన ఉత్సాహం కనిపిస్తుందని, ఆమె ఆదేశాల మేరకు పిసిసి పరిశీలకులుగా మేము ఇక్కడికి వచ్చామని 2017 కు ముందు నుండి పార్టీ జెండా మోసిన కార్యకర్తలకు, అదేవిధంగా శాసనసభ పార్లమెంటు ఎన్నికలలో పార్టీ కోసం కష్టపడ్డ వారికి పదవులు లభిస్తాయని తెలిపారు. సంస్థాగతంగా గ్రామస్థాయి నుంచి బ్లాక్ స్థాయి వరకు పార్టీని బలోపేతం చేయడం కొరకే నూతన కమిటీల ఏర్పాటు అని అన్నారు. పార్టీ పదవుల కోసం అప్లికేషన్ చేసుకోవాలని ఒక్కొక్క పదవికి ఒక్క అప్లికేషన్ ఫామ్ మాత్రమే నింపాలని అన్నారు. నామినేటెడ్ పదవులు గురించి మీనాక్షి నటరాజన్ వద్ద కూలంకుశంగ వివరిస్తానని హామీ ఇచ్చారు. పార్టీ పదవుల నియామకం పారదర్శకంగా జరగాలని ఉద్దేశంతో ప్రతి మండలం నుంచి మండల అధ్యక్ష, గ్రామ శాఖ అధ్యక్ష ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష పదవుల ఆశించే ప్రతి ఒక్కరి నుంచి దరఖాస్తులు తీసుకుంటామని అందులో అర్హులైన వారిని ఎంపిక చేసి అధిష్టానానికి పంపడం జరుగుతుందని, అర్హతల ఆధారంగా అధిష్టానం మండల, గ్రామ శాఖ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులను ఎంపిక చేస్తుందని, పార్టీ కోసం పని చేసిన వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. పార్టీ పదవులు పొందిన వారు అందరిని కలుపుకొని పోయి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. అంతకుముందు తూముల సురేష్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18 నెలలు దాటిందని అయినా కాంగ్రెస్ కార్యకర్తలలో ఆవేదన ఉన్నదని, పార్టీ కోసం కష్టపడ్డ వారికి పార్టీ పదవులు నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల లో కూడా నిరుపేద కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. అనంతరం పలు అధ్యక్ష పదవులకు పోటీపడే ఆశావాహులు దరఖాస్తులను సురేష్ రావు వద్ద తీసుకొని దరఖాస్తులను పూర్తి చేసి నేడు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ అర్తి కేశవులు, దామోదర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పిన్నమనేని కోటేశ్వరరావు, సంకరమద్ది సుధీర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య శివనాయక్, నాయకులు ఒగ్గు రవి, పేరూరి వెంకటేష్, కొమ్ములయ్య, కత్తి రవీందర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాక్‌కు తుర్కియే అండదండలు..

అంతర్జాతీయ సంబంధాల్లో శాశ్వత మిత్రులు, శాశ్వత శత్రువులు ఉండరనేది జగమెరిగిన సత్యం. ఈ నేపథ్యంలో, భారత్‌తో చారిత్రకంగా సత్సంబంధాలు నెరుపుతున్నప్పటికీ, కొన్ని కీలక సమయాల్లో పాకిస్థాన్‌కు తుర్కియే అందిస్తున్న మద్దతు పలు ప్రశ్నలను లేవనెత్తుతోంది. ముఖ్యంగా, ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తూ, భారత్‌కు వ్యతిరేకంగా కార్యకలాపాలు సాగిస్తున్న పాకిస్థాన్‌కు తుర్కియే ఎందుకు అండగా నిలుస్తోందనేది ఆసక్తికరమైన అంశం. దీని వెనుక అనేక చారిత్రక, సైద్ధాంతిక, వ్యూహాత్మక, భౌగోళిక రాజకీయ కారణాలున్నాయి.

**చారిత్రక, సాంస్కృతిక బంధాలు**

తుర్కియే, పాకిస్థాన్ మధ్య సంబంధాలు ఒట్టోమన్ సామ్రాజ్యం కాలం నాటివి. బ్రిటిష్ ఇండియాలోని ముస్లిలు (ప్రస్తుత పాకిస్థాన్) ఒట్టోమన్ ఖలీఫత్‌కు విధేయత ప్రకటించారు. ఈ ఉమ్మడి ఇస్లామిక్ వారసత్వం ఇరు దేశాల మధ్య దీర్ఘకాలంగా సోదరభావాన్ని పెంపొందించింది.

**వ్యూహాత్మక, సైనిక భాగస్వామ్యం**

పాకిస్థాన్‌కు ఆయుధాలు సరఫరా చేసే దేశాల్లో తుర్కియే రెండో అతిపెద్ద దేశంగా ఉంది. పాకిస్థాన్ సైన్యాన్ని ఆధునీకరించడంలో, ముఖ్యంగా అత్యాధునిక డ్రోన్లు, నౌకాదళ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడంలో తుర్కియే కీలక పాత్ర పోషిస్తోంది. భారత్‌పై సరిహద్దు కార్యకలాపాల్లో పాకిస్థాన్ టర్కిష్ నిర్మిత డ్రోన్లను ఉపయోగించినట్లు ఇటీవలి నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఇది వారి మధ్య రక్షణ సహకారం ఎంత లోతుగా ఉందో తెలియజేస్తోంది.

**రాయబార, సైద్ధాంతిక ఏకాభిప్రాయం**

అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగాన్ నేతృత్వంలో, తుర్కియే కీలక అంతర్జాతీయ సమస్యలపై, ముఖ్యంగా కశ్మీర్ వివాదంపై పాకిస్థాన్ వాదనకు స్థిరంగా మద్దతు ఇస్తోంది. ఐక్యరాజ్యసమితి వంటి ప్రపంచ వేదికలపై తరచుగా పాకిస్థాన్ వాదననే ప్రతిధ్వనిస్తోంది. ఇస్లామోఫోబియాను ఎదుర్కోవడం, అంతర్జాతీయంగా ముస్లింల ఐక్యతను ప్రోత్సహించడం వంటి

# ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు అవగాహన




**- పదవ తరగతి విద్యార్థులకు మార్కుల జాబితాను అందించిన ప్రధానోపాధ్యాయులు**

పెన్ పహాడ్ / ప్రజా ముచ్చట, మే 16: మండల పరిధి లింగాల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి జమాల్ షరీఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం చేపట్టి గ్రామంలోని విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలో విద్యపై, వసతులపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని ప్రభుత్వం విద్యార్థులకు విద్య బోధనతోపాటు అన్ని రకాల ఉచిత సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు. చదవగలిగే విద్యార్థులు వెనుకబడిన విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో అందించే బోధనతోనే ఉత్తమ ఫలితాలు సాధిస్తారని తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలో చేర్పించి డబ్బు వృధా చేసుకోవద్దని తెలిపారు. అనంతరం పాఠశాలలో ఈ సంవత్సరం పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా విద్యార్థులకు మార్కుల జాబితాలను అందించారు. అంతకుముందు తల్లిదండ్రులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవిబాబు, ఖాసీం, మంజూర్, వివోఏ తాళ్లపల్లి కళ్యాణి, మహిళలు నాగమ్మ, ఉపేంద్ర, ఎల్లమ్మ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు....

# సమ్మె తేదీ మాత్రమే వాయిదా..
# కార్మికుల పోరాటం కాదు





**- టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి.**

హుజూర్ నగర్,ప్రజా ముచ్చట:బిజెపి 10 సంవత్సరాల పాలన కాలంలో(16,35,000) 16 లక్షల 35 వేల కోట్ల రూపాయలు కార్పొరేట్లకు సంస్థలకు పన్ను మాఫీ రూపంలో లబ్ధి చేకూర్చారని, ప్రభుత్వ విద్య వైద్యం గ్రామీణ ఉపాధి హామీ ఐసిడిఎస్ పథకాల వార్షిక బడ్జెట్లలో కోతలు పెట్టడం జరిగిందని టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి విమర్శించారు.హుజూర్నగర్ లో రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు పోలిశెట్టి లక్ష్మీ నరసింహారావుకి వర్తక సంఘం అసోసియేషన్ అధ్యక్షులు అయ్యప్ప కి సమ్మె నోటీస్ లను ఇచ్చిన అనంతరం కార్మికులతో రోషపతి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని అవి ఇవ్వకుండా మరిచిపోయి ప్రజల ఆస్తిగా ఉన్న రైల్వే రోడ్డు ఎయిర్లైన్స్ రోడ్డు మార్గం బిఎస్ఎన్ఎల్ తదితర మౌలిక రంగాలు ప్రవేట్ పరం చేస్తూ నేషనల్ ఎస్సెట్ మానిటైజేషన్ పైప్ లైన్ పేరుతో లక్షల ఎకరాల భూములను కార్పొరేట్ కంపెనీలకు కారు చౌకగా కట్టబెడుతున్నారు, మైన్స్ డెవలప్మెంట్ అండ్ ఆపరేటింగ్ పేరుతో ప్రైవేట్ కార్పొరేట్లకు భాగస్వామ్ కల్పిత దేశ భద్రత కూడా ప్రమాదం తీస్తున్నారని ఇన్సూరెన్స్ రంగాల్లో 100% విదేశీ ప్రత్యక్ష పెట్టుబడును అనుమతించారు పోస్టల్ శాఖ కార్పొరేట్ లాజిస్టిక్ సంస్థగా మార్చేశారు పర్యావరణ పేరున విద్యుత్ బస్సులు తెచ్చి కార్పొరేట్లకు కట్టబెడుతూ ప్రభుత్వ రంగ ఆర్టీసీ బస్సులను బలహీనం చేస్తున్నారని విమర్శించినారు అందుకే జాతీయ కార్మిక సంఘాలన్నీ మే 20 సమ్మె చేయాలని నిర్ణయించగా భారత్ పాకిస్తాన్ మధ్య ఘర్షణల నేపథ్యంలో వాయిదా వేయడం జరిగిందని, జులై 9న సమ్మె ఉంటుందని రైస్ మిల్ డ్రైవర్లు హమాలీలు కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎన్టిసి నాయకులు రైస్ మిల్ డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు గుండె పోయిన ఎంకన్న యాదవ్ దిన కూలీల యూనియన్ అధ్యక్షులు కార్యదర్శి స్వరూప సుకన్య కోటమ్మ రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ న్యాయ విభాగ కమిటీ నియోజకవర్గ అధ్యక్షుడిగా జక్కుల నవీన్ నియామకం



హుజూర్ నగర్,ప్రజా ముచ్చట:తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల, సివిల్ సప్లై శాఖల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ న్యాయ విభాగ కమిటీ నూతన అధ్యక్షుడిగా జక్కుల నవీన్ కు నియామక పత్రాన్ని అందజేశారు.కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు గుర్తించి హుజూర్ నగర్ నియోజకవర్గ న్యాయ విభాగ కమిటీ అధ్యక్షుడిగా తనను నియమించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మరియు తన నియామకానికి సహకరించిన నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులకు జక్కుల నవీన్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జక్కుల నవీన్ మాట్లాడుతూ హుజూర్ నగర్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీకి న్యాయ పరమైన అంశాల్లో తగు సలహాలు, సూచనలు చేస్తూ సమస్యల పరిష్కారానికి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తారని తెలిపారు. నియోజకవర్గ న్యాయ విభాగ నూతన కమిటీ అధ్యక్షుడిగా జక్కుల నవీన్ నియామకం పట్ల పలువురు కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# ఎస్.కె జానీ బేగం మరణం బాధాకరం



పెన్ పహాడ్/ప్రజా ముచ్చట, మే 16: కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఎస్.కె జానీ బేగం మరణం బాధాకరమని వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి తూముల భుజంగరావు అన్నారు. మండల పరిధి సింగారెడ్డి పాలెం గ్రామ మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఎస్ కే జానీ బేగం శుక్రవారం మృతి చెందగా వారి ముస్లిం ఆచారం ప్రకారం అంత్యక్రియలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భుజంగరావు ఆమె పాడే మోసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మంపాటి రాజు, ఎస్ కే షరీఫ్ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఒగ్గు వెంకన్న, కంభంపాటి మహేష్, ఖమ్మంపాటి శ్రీను, మాధ వెంకన్న , గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తరులు పాలసీలు చూసిన చోట ఆయన
# అవకాశాలు చూశారు

ఆంధ్రప్రదేశ్‌ను పునరుత్పాదక ఇంధన రంగంలో అగ్రగామిగా నిలపాలన్న లక్ష్యంతో ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా, అనంతపురం జిల్లా, గుంతకల్లు నియోజకవర్గం, బేతపల్లి గ్రామంలో రెన్యూ పవర్ సంస్థ ఏర్పాటు చేయనున్న రూ.22 వేల కోట్ల విలువైన భారీ హైబ్రిడ్ ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టుకు రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ నేడు భూమిపూజ చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతితో పాటు వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ, “రెన్యూ పవర్ ప్రాజెక్టుకు మనం వేస్తున్న పునాదిరాయి, భారతదేశ క్లీన్ ఎనర్జీ విప్లవానికి పునాదిరాయి వంటిది. రూ.22 వేల కోట్ల పెట్టుబడితో రూపుదిద్దుకోనున్న ఈ ప్రాజెక్టు కేవలం గ్రిడ్‌లకు శక్తినివ్వడమే కాకుండా, నిరుద్యోగ యువత ఆశయాలకు ఊతమిస్తుంది” అని పేర్కొన్నారు. పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టు కేవలం పరిశ్రమ కాదని, అదొక ఉద్యమమని, భవిష్యత్ తరాలకు ఇదొక వారధి అని ఆయన అభివర్ణించారు. “రెన్యూ పవర్ వారి పునరుత్పాదక ఇంధన సముదాయ ప్రారంభోత్సవం... సాహసోపేతమైన నిర్ణయానికి, స్థిరమైన ప్రగతికి చిహ్నం. ఈ చారిత్రాత్మక క్షణంలో భాగం కావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. రూ.22వేల కోట్ల పెట్టుబడితో చేపట్టే ఈ ప్రాజెక్ట్ రేపటి వెలుగుకు దారి చూపుతుంది. పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టు కేవలం పరిశ్రమ మాత్రమే కాదు... ఇది ఒక ఉద్యమం. ఈ రోజు మన కలలకు, భవిష్యత్ తరాలకు వారధి లాంటిది. భూమిపై సూర్యకాంతి, స్వచ్ఛమైన, అమూల్యమైన గాలి లభిస్తున్నపుడు భావితరం కోసం మరోగ్రహం కోసం ఎందుకు ఆలోచించాలి? శిలాజ ఇంధనాల నుండి భవిష్యత్ ఇంధనాల వినియోగం కోసం మేం ముందడుగు వేస్తున్నాం. భావితరాల కోసం ఒక ఉన్నత లక్ష్యంతో పని చేస్తున్నాం” అని వివరించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికత వల్లే ఆంధ్రప్రదేశ్ క్లీన్ ఎనర్జీ రంగంలో ట్రెండ్ సెట్టర్‌గా నిలుస్తోందని లోకేశ్ కొనియాడారు. “ఇతరులు పాలసీలు చూసిన చోట ఆయన అవకాశాలను చూశారు. చంద్రబాబు గారి మార్గదర్శకత్వంలో రూపొందించిన ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ (%×జజు%) పాలసీ భారతదేశ హరిత విప్లవానికి బ్లూప్రింట్‌గా మారింది” అని ప్రశంసించారు. కేవలం 8 నెలల వ్యవధిలోనే టాటా పవర్, ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్, వేదాంత సెరెంటికా, సెయిల్ ఇండస్ట్రీస్, బ్రూక్‌ఫీల్డ్ వంటి క్లీన్ ఎనర్జీ దిగ్గజాలను రాష్ట్రానికి రప్పించగలిగామని